
హేతుబుద్ధినీ, తార్కిక దృష్టినీ పెంపొందిద్దాం ! శాస్త్రీయ సమాజాన్ని నిర్మిద్దాం !!




**అన్ని రంగాలలో ప్రత్యామ్నాయాల్ని రూపొందించకుండా వ్యవస్థను మార్చటం కల్ల !**

**సాంఘిక, ఆర్థిక పోరాటాలు బొమ్మ బొరుసు వంటివి !**

**కదలండి ! కదిలించండి !! కదలిరండి !!!**

**2023 ఫిబ్రవరి 11,12 తేదీలు శని, ఆదివారాల్లో**

**గుంటూరు జిల్లా, మంగళగిరి సమీపములోని చార్వాకాశ్రమంలో జరిగే**

# 31వ జాతీయ నాస్తికమేళా కు

## మీ మీ కుటుంబాలతో తరలిరండి...

*మిత్రులారా !*

చార్వాక రామకృష్ణ గారు అర్థ శతాబ్దకాలం పైగా నాస్తికోద్యమాన్ని నడిపి, నాస్తిక జీవన విధానం ద్వారా భౌతికవాద శ్రామిక సంస్కృతి నిర్మాణం కొరకు అలుపెరుగని పోరాటం చేశారు. ఆ తాత్త్వికుని ఆలోచనల నుండి రూపుదిద్దుకున్నదే గత 30 సం॥ నుండి ఏటా జరుపుకుంటున్న ఈ నాస్తికమేళా.

నాస్తిక సిద్ధాంతం వ్యక్తిగత చిత్త ప్రవృత్తులకు సంబంధించింది కాదు. ఎవరి నమ్మకాలు వాళ్ళవి అని సరిపెట్టుకొనేది అంతకన్నా కాదు. ప్రకృతినీ, మానవ సమాజాన్నీ, వాటిలో నిరంతరమూ సంభవిస్తున్న మార్పుల్ని వాస్తవిక దృక్పథంతో, సశాస్త్రీయంగా అధ్యయనం చేసి, అవగాహన చేసుకొనే జ్ఞాన సిద్ధాంతం నాస్తికత్వం. ఉన్నది లేదనీ, లేనిది ఉన్నదనీ, కనపడునది కనపడదనీ, కనపడనిది కనపడుతున్నదనీ చెప్పే రకరకాల మార్మిక, మిధ్యావాదాలను నాస్తికత్వం నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తుంది. విశ్వమూ, ప్రకృతీ, స్వతస్సిద్ధంగా ఉనికిలో ఉన్నాయనీ, వాటిలో వచ్చిన పరిణామాల కనుగుణంగా మానవజాతి ఆవిర్భవించిందనీ నాస్తికత్వం ప్రతిపాదిస్తోంది. మానవుడి పుట్టుకలో మానవాతీత దైవాంశశక్తి ప్రమేయాన్ని నాస్తికత్వం నిరాకరిస్తుంది. ఇదే ఆనాటి చార్వాకులు ప్రవచించిన సిద్ధాంతం కూడా. అజ్ఞానం, భయం నుండి ఆవిర్భవించి, మోసగాళ్ళ స్వప్రయోజనాలకోసం కొనసాగించబడుతున్నదే దైవభావం అని నాస్తికత్వం ప్రబోధిస్తుంది. అలాగే, సమాజ పురోగమనంలోగానీ, సామాజిక వ్యవస్థల నిర్మాణాల్లోగానీ మానవాతీత దైవశక్తి ప్రమేయం వుండే అవకాశాన్ని నాస్తికత్వం పూర్తిగా ఖండిస్తోంది. సామాజిక చరిత్ర నిర్మాతలు మనుషులే; మానవాతీత శక్తులు కాదు.

నాస్తికత్వం ప్రజల్ని ఒక సాంస్కృతిక ఉద్యమంగా, చైతన్య శక్తిగా రూపొందిస్తోంది. అసమానతలకీ, అణచివేతలకీ దోపిడీ, ఆధిపత్య భావజాలం కారణమనీ, దోపిడీ ఆధిపత్యశక్తులు వాటికి కారకులనీ, ఆ భావజాలాన్ని తిరస్కరించి, ఆ శక్తుల్ని ఓడించి పడగొట్టడం మార్పుకి అత్యవసరమనేగాక, ఈ లక్ష్యం ఆచరణలో సాధ్యమేనని కూడా నాస్తికత్వం ప్రబోధిస్తోంది. నాస్తిక ఉద్యమం దైవభావాన్ని తిరస్కరించడానికే పరిమితం గాకుండా, అవాస్తవికమైన, మోసపూరితమైన ఆ భావజాలం ప్రాతిపదికగా నిర్మితమైన అమానవీయమైన దోపిడీ సామాజిక వ్యవస్థల్ని కూలదోసి సమతా మానవ సమాజ నిర్మాణం కృషిలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తోంది.

మానవుని భయమే భగవంతుడన్నాడు ఐన్‌స్టీన్. "మతం అనేది బడుగు జీవి నిట్టూర్పు. హృదయరహిత ప్రపంచంలో హృదయం. ఆత్మ రహిత లోకంలో ఆత్మ. ప్రజలకు నల్లమందు. ఈ నల్లమందు కష్టజీవులను ఆధ్యాత్మికంగా బానిసలను చేసే స్వభావాన్ని కలిగి ఉంది. ఇక ముందు కూడా అలాగే ఉంటుంది" అంటారు కార్ల్‌మార్క్స్. బలమైన (ధనవంతులు) వర్గాల ప్రయోజనాల కొరకు తెలివైన మానవుని సృష్టే భగవంతుడూ, మతమూ అనేది వాస్తవం. ఇండియాలో బ్రాహ్మణీయ హిందూమతం, రోమ్‌లో కేథలిక్ మతం, పాకిస్తాన్‌లో ఇస్లాం, ఇజ్రాయేల్‌లో యూదుమతం అన్నీ ఒకటే. ఏ దేశంలోనైనా మతాల చరిత్ర మానవాభివృద్ధిని కుంటుపర్చడమే, మంటగలపడమే.

'మతం', 'దేవుడు' అనేవి మానవ సమాజం మొఖం మీద మాయని మచ్చలు. ప్రతి మతమూ ప్రతి దేవుడి వెనుక ఉన్నది రాజ్యం, సంపద. భారతదేశంలో మాత్రం ప్రతి మతంలో 'కులం' ఉంది. ఈ కులవ్యవస్థలో దోపిడీ చేసే కులాలు, దోపిడీకి గురయ్యే కులాలున్నాయి. శ్రామిక కులాల నోళ్ళు కొట్టి వాళ్ళు తిరగబడకుండా ఉండేందుకు హిందూ దేవుళ్ళు, క్రిస్టియన్ దేవుళ్ళు, పీఠాధిపతులు, బాబాలు, అమృతమయి అమ్మలు ఉన్నారు. చచ్చిన దేవుళ్ళకు, బతికున్న దేవుళ్ళు, బాబాలకు, పీఠాధిపతులకు అమ్మలకు 'రాజ్యం' అండగా ఉంటుంది. ఇదీ మతానికి, దేవుడికి, రాజ్యానికి ఉన్న 'రక్త' సంబంధం, ప్రజలు ఎంత మూర్ఖంగా, అమాయకంగా ఉంటే రాజ్యాధిపతులు అంత సుభిక్షంగా ఉంటారు.

నేడు భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మాన్ని ప్రతిష్ఠించాలని నేటి పాలకులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే జైపూర్‌లోని రాజస్థాన్ హైకోర్టు ప్రాంగణంలో మనువు విగ్రహాన్ని పెట్టారు. విద్యావ్యవస్థనూ, శాస్త్రవిజ్ఞాన ప్రయోగశాలలనూ, చారిత్రక, సామాజిక సంస్థలనూ కాషాయీకరణ చేస్తున్నారు. ఆర్యజాతి దురహంకారాన్ని రెచ్చగొట్టి జర్మనీ ప్రజల మద్దతు సంపాదించి నియంతగా మారిన హిట్లరు లాగా ఈనాటి బి.జె.పి. నాయకులు దేశంలో అత్యధిక మెజారిటీగా వున్న హిందువులను, ముస్లిములకు, మైనారిటీలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టి మనదేశ ప్రజాస్వామిక సంప్రదాయమైన 'భిన్నత్వంలో ఏకత్వాన్ని' ధ్వంసం చేయాలని ప్రయత్నిస్తున్నారు. పేదవారి జీవితాలను చక్కబరిచే ఆర్థిక విధానాలను గాక, కుబేరులను మరింత కుబేరులుగా మార్చే పెట్టుబడిదారీ ఆర్థిక విధానాలను అమలు చేస్తున్నారు. దళితులపై మహిళలపై మైనారిటీలపై దాడులు ఎక్కువయ్యాయి. న్యాయ వ్యవస్థ కూడా చాలా వరకు పాలకుల అధర్మ చర్యలను సమర్థిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిందని 75 ఏళ్ళుగా చెప్పుకుంటున్నా రిజర్వేషన్ అనే ఉపశమనానికి అంగలార్చాల్సిన స్థితిలోనే నేడు సమాజం వుంది. ఈ రోజు దేశమంతా ప్రైవేటైజేషన్ పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను, పరిశ్రమలను సర్వస్వాన్ని కార్పోరేట్ పెట్టుబడిదారీ వర్గాలకు ధారపోస్తున్నారు. ప్రభుత్వరంగ సంస్థలే లేనప్పుడు ఇక రిజర్వేషన్లు ఎవరికి, ఎక్కడ అమలు చేస్తారు ? లేని ప్రభుత్వ విద్యా సంస్థలు, ఉద్యోగాలకు, ఇ.డబ్ల్యు.ఎస్. రిజర్వేషన్లు పేరుతో 10 శాతం కల్పించి కులాల వారీగా, మతాల వారీగా నిరుద్యోగ యువతలో పరస్పర విద్వేషాలను పెంచడం, కులాలను, మతాలను, ప్రాంతాలను వాడుకుని, ప్రజల్లో చీలికలు తీసుకొచ్చేలా రాజకీయాలు చేయడం నేడు మతోన్మాద పెత్తందారీ వర్గాలు చేస్తున్నాయి.

ప్రగతిశీల శక్తులు దీని నుంచి సరైన గుణపాఠాలు తీసుకోవాలి. లేకుంటే పదే పదే ప్రతిఘాత శక్తులు సాంస్కృతిక జీవితంలోకి చొరబడి జనసామాన్యాన్ని ప్రభావితం చేస్తూ ఉంటాయి. పైగా ఇప్పుడు సాగుతున్న ప్రతీఘాత సాంస్కృతిక ఉద్యమం బలమైన ఫాసిస్టు రాజకీయాల అండతో సాగుతున్నది. అందువల్ల దీన్ని ఎదుర్కోవడం ఎంత కష్టమో అంత అనివార్యం కూడా. మతోన్మాద ఫాసిస్టు శక్తులు పెచ్చురిల్లుతున్న ఈ సంక్షోభ సమయంలో జరుగుతున్న 31వ నాస్తికమేళాకు ప్రగతిశీలవాదులందరూ హాజరు కావాలని కోరుకుంటున్నాం.

(త్రిప్పిచూడుము)

## 11-2-2023 - శనివారం
### ఉదయం 9 గంటలకు ప్రారంభం

స్వాగతం : **పల్లవోలు రమణ**, భారత నాస్తిక సమాజం (1995)
అధ్యక్షులు : **సిహెచ్. శివారెడ్డి**, నాస్తికసమాజం

అంశం : **నాస్తికత్వం - జీవన విధానం**
వక్త : **డా॥ సుదేష్ ఘోదేరావ్**, ప్రధాన కార్యదర్శి, ఫిరా
(తెలుగు అనువాదం వుంటుంది)

అంశం : **సరళీకృత ఆర్థిక విధానాలు - పర్యవసానాలు**
వక్త : **టి. లక్ష్మీనారాయణ**, సామాజిక ఉద్యమకారులు

అంశం : **మహిళలు - మతతత్త్వము**
వక్త : **విమల**, కవి, రచయిత్రి

### భోజన విరామం

స్వాగతం : **గుత్తా జ్యోత్స్న**, ఉపాధ్యక్షులు : కుల నిర్మూలన సంఘం,
అధ్యక్షులు : **షేక్ కరీముల్లా**, నాస్తికసమాజం

అంశం : **హేతువాదులు - మానవ సంబంధాలు**
వక్త : **సమతా శ్రీధర్**,
సహాయ సంపాదకులు : సైన్స్ హేతువాదం మాసపత్రిక

అంశం : **జాతీయ విద్యా విధానం - 2020, భారతీయ సంస్కృతులు**
వక్త : **రమేష్ పట్నాయక్**
కన్వీనర్ : ఆం.ప్ర. విద్యా పరిరక్షణ కమిటి

అంశం : **ముంచుకొస్తున్న ఫాసిస్టు ప్రమాదం - మన కర్తవ్యాలు**
వక్త : **సి.ఎస్.ఆర్. ప్రసాద్.** విప్లవ రచయితల సంఘం

### తేనీటి విరామం

స్వాగతం : **మిస్కా కృష్ణయ్య**, కుల నిర్మూలనా పోరాట సమితి
అధ్యక్షులు : **చైతన్య గంగిరెడ్డి**, ప్రముఖ హేతువాది

అంశం : **మూఢ విశ్వాసాలు - సమాజ ప్రగతికి అవరోధాలు**
వక్త : **డి. సుకుమారన్**, కార్యనిర్వాహక కార్యదర్శి, ఫిరా,
కార్యదర్శి : ఎ.టి. కోవూర్ ట్రస్ట్, కేరళ
(తెలుగు అనువాదం వుంటుంది)

అంశం : **ఖగోళ విజ్ఞానం**
వక్త : **ఎన్. శ్రీ రఘునందన్ కుమార్**,
డైరెక్టర్ : ప్లానిటరీ సొసైటీ ఆఫ్ ఇండియా

చర్చ : **నాస్తికవాద కార్యాచరణ - వారి అనుభవాలు**
నిర్వహణ : **జీడి సారయ్య**, భారత నాస్తిక సమాజం (1995)
**గంజి ఈశ్వర లింగం**, నాస్తిక సమాజం

కార్యదర్శి నివేదిక : **లతీఫ్**, నాస్తికసమాజం

### సాంస్కృతిక కార్యక్రమాలు

**పర్యవేక్షణ : గోపు చంద్రరావు**, నాస్తిక సమాజం, **జె.వి. కృష్ణయ్య**, ప్రముఖ నాస్తికులు

❖❖❖❖

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, ప్రజానాట్యమండలి,
ప్రజా నాస్తిక కళామండలి, ప్రజాకళా మండలి,
ప్రజా కళాకారులు, అరుణోదయ మరియు వివిధ ప్రజా సంఘాల
కళాకారుల సాంస్కృతిక కార్యక్రమములు కలవు.

## 12-2-2023 - ఆదివారం
### ఉదయం 9 గంటలకు ప్రారంభం

స్వాగతం : **చింతక్రింది జనార్ధన్**, నాస్తిక సమాజం
అధ్యక్షులు : **డి. గోర్కీ**, నాస్తికసమాజం

అంశం : **విజ్ఞాన శాస్త్రము - తత్త్వశాస్త్రము**
వక్త : **డా॥ జయకుమార్**, ప్రముఖ భౌతికవాది, విద్యావేత్త

అంశం : **రాజ్యాంగ విలువలు - నైతికత - అమలు - సవాళ్ళు**
వక్త : **డా॥ చెన్నుపాటి దివాకర్‌బాబు**, ప్రిన్సిపాల్,
శ్రీమతి వెలగపూడి దుర్గాంబ సిద్ధార్థ న్యాయకళాశాల, విజయవాడ

అంశం : **తరగతి గదిలో విద్యార్థులకు శాస్త్రీయ దృష్టిని కలిగించేది ఎలా ?**
వక్త : **డా॥ వి. బ్రహ్మారెడ్డి**, వ్యవస్థాపక సభ్యులు, జనవిజ్ఞాన వేదిక

### భోజన విరామం

స్వాగతం : **ఎస్. చలపతిరావు**, నాస్తిక సమాజం
అధ్యక్షులు : **డా॥ భానుప్రసాద్**, గౌరవ సంపాదకులు, "చార్వాక" మాసపత్రిక

అంశం : **ఆధునికత - మతము - సైన్స్**
వక్త : **డా॥ బి.వి. కోటేశ్వరరావు**, సీనియర్ జర్నలిస్ట్

అంశం : **మత గ్రంథాలు - పరిశీలన**
వక్త : **ఉయ్యాల సురేందర్**, ప్రముఖ భౌతికవాది

### ప్రశ్నలు - జవాబులు

ముగింపు : **బొంతు వెంకటరెడ్డి**, నాస్తిక సమాజం

పుస్తకావిష్కరణలు :
బి. రామకృష్ణ రచనలు - 2,
హేతువాదం-వ్యక్తిగత మరియు సామాజిక అభివృద్ధికి తోడ్పడుతుందా
**ఆవిష్కర్తలు : కొత్తపల్లి రవిబాబు**, ప్రధాన సంపాదకులు, ప్రజాసాహితి, మాస పత్రిక
**డా॥ టి. రాజారావు**, పౌరహక్కుల సంఘం నాయకులు

## నాస్తిక సమాజం సవాల్ !

**దేవుడు, మహిమలు నిరూపించండి !**
**పది లక్షల రూపాయలు బహుమతి పొందండి !!**

**బహిరంగ వేదికపై ఉమ్మడి చర్చకు సంప్రదించండి :**

## నాస్తిక సమాజం
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ

వివరాలకు: **బి. సుధాకర్**, చార్వాకాశ్రమం,
నిడమర్రు పోస్ట్, మంగళగిరి మండలం, గుంటూరుజిల్లా. సెల్ : 9290619550.
https://charvaka.co.in
**గంజి ఈశ్వరలింగం**, నాస్తిక సమాజం, తెలంగాణ కో-ఆర్డినేటర్, సెల్ : 9491074940.

భోజన, వసతి సౌకర్యం కలదు

విజయవాడ - గుంటూరు మార్గంలో మంగళగిరి కలదు.
మంగళగిరి పాత బస్టాండ్ నుండి
నిడమర్రు, చార్వాకాశ్రమానికి ఆటోలు, బస్సులు సౌకర్యం కలదు.